


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 221 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | వెల : 4/-




## 2029లోనూ ఇవే..

# ఫలితాలు పునరావృతం

- కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..
- 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి
- ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం
- గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం
- ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు
- మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం
- కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..
- కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..
- ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది

**పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయి**

**కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ**


**ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారు**

**హైదరాబాద్**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై - మిగతా3లో

## రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు

- బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు
- చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు
- రాష్ట్రంలో 100-150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు
- పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా స్పీకర్‌కు వినపడటం లేదట
- పది మంది ఎమ్మెల్యేలు ఆడనా మగనా అని కూడా చెప్పుకోవడం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**భువనగిరి(యాదాద్రి భువనగిరి జిల్లా):**

రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈరోజు(గురువారం, డిసెంబర్ 18వ తేదీ) యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికలైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ' రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు. చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు. రాష్ట్రంలో 100-150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంపై ఖచ్చితంగా కోర్టుకు వెళ్తాం. పార్టీ ఫిరాయింపులు స్పీకర్‌కు కనుబడటం లేదా.. పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా - మిగతా3లో



### ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...

- 29వ అంతర్జాతీయ గౌరవం
- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

## ఆర్థికంగా సంక్షోభంలో

# విద్యుత్ రంగం

- గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయి
- తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది
- తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయి
- వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోంది
- తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉంది



**న్యూఢిల్లీ**

తెలంగాణ విద్యుత్ రంగం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయని - మిగతా3లో



### కష్టకాలం ముగిసింది.. అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం

- ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడి
- ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నం
- పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు'



### బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం.. భారత్‌కు పెనుముప్పు

- షేక్ హసీనా కుమారుడు సాజిబ్
- ఉగ్రవాద శిబిరాలు పుట్టుకు వస్తున్నాయన్న సాజిబ్ వాజేద్
- బంగ్లాలో ఉగ్రచర్యలు భారత్ వంటి దేశాలకు ముప్పేనని వ్యాఖ్య
- లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న సాజిబ్

### రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు...

## 26 మంది మృతి

- ఇప్పటివరకు 119 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్టు వెల్లడి
- మరో 50 మంది విడుదల కోసం రష్యాతో చర్చలు జరుపుతున్నట్టు ప్రకటన
- మరణించిన వారిలో 10 మంది మృతదేహాలను స్వదేశానికి తరలింపు
- మృతుల గుర్తింపు కోసం 18 కుటుంబాల డీఎన్ఏ శాంపిళ్లు రష్యాకు పంపినట్టు వెల్లడి

## రాష్ట్రంలో బీజేపీ బలం పెరిగింది



- రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం
- గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది.
- గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది
- కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది

**యాదాద్రి(భువనగిరి జిల్లా)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార - మిగతా3లో

# వీబీ జీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

**లోక్‌సభలో గందరగోళం..**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.

మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. వీ+చీ=జు+ూా అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అనంతరం సభను వాయిదా వేశారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. వీ+చీ=జు+ూా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు ప్రియాంక. కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

రష్యా సైన్యంలో 2022 నుంచి ఇప్పటివరకు 202 మంది భారతీయులు చేరారని, వారిలో 26 మంది మరణించగా, మరో ఏడుగురు గల్లంతయ్యారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ వివరాలు తెలిపారు. భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మందిని రష్యా సైన్యం నుంచి విడిపించి వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. మరో 50 మంది భారతీయులు ఇంకా విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు. యుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృత దేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహాయంతో రష్యాలోనే స్థానికంగా పూర్తి చేసినట్లు పేర్కొంది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు, 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నట్లు మంత్రి తెలిపారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం, సైన్యం నుంచి విడుదలైన వారికి ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర లాజిస్టికల్ మద్దతు అందిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు,



ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు చెప్పింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని పార్లమెంటుకు హామీ ఇచ్చింది.

# శబరిమలకు రికార్డు స్థాయిలో ఆదాయం

శబరిమలలో అత్యధిక భక్తుల రద్దీ తర్వాత భారీ ఆదాయం వచ్చినట్లు దేవస్వం బోర్డు అధ్యక్షుడు కేకేక జయకుమార్ పేర్కొన్నారు. ఇందులో 106 కోట్ల రూపాయలను అమ్మకానికి కేటాయించారు. గతేడాది ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం గణనీయంగా పెరిగింది. అలాగే భక్తులకు ముందుగా చెల్లించిన డిపాజిట్ మొత్తాన్నితిరిగే చెల్లించలేదనే ఫిర్యాదుకు ప్రతిస్పందనగా..అందుకోసం ప్రత్యేక కౌంటర్ తెరవనున్నట్లు దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు.

వద్ద రద్దీ కారణంగా చాలామంది ప్రజకలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. కౌంటర్ ఆఫీసు పనిచేస్తుందని,భక్తుల మొత్తాన్ని తిరిగి అప్పగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతానికి 500 గదులు ఉన్నాయన్నారు. సాఫ్ట్‌వేర్ కూడా మారనుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో గది బుక్ చేసుకోవడానికి ముందస్తు



డిపాజిట్లు చెల్లించన మొత్తం తిరిగి ఇవ్వబడుతుందని అన్నారు.ఆన్‌లైన్‌లో బుక్‌చేసిన మొత్తం తిరిగి ఖాతాలో జమ చేయబడుతుందని అన్నారు.

**యథావిధిగా నియంత్రణ**

ఒక వ్యక్తికి 20 టిన్లు ఇవ్వాలనే నిర్ణయం కొనసాగుతుందని రాష్ట్రపతి అన్నారు. ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు కల్పించడానికి ఇలాంటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదప్రజలకు అసౌకర్యం కలిగించదని అన్నారు. మండల పూజ తరువాత, ప్లాంట్ 27 న మూసివేసి అనంతరం మూడు రోజుల తర్వాత తెరుస్తానమని అన్నారు. ఈ ఏడాది దాదాపు 45 లక్షల అరవణ నిల్వల సేకరణతో తీర్థయాత్ర సీజన్ ప్రారంభమైంది. కానీ అవన్నీ అనూహ్యంగా అమ్ముడయ్యాయని అన్నారు. రోజుకు 3.5 లక్షల మేర టిన్లను విక్రయించాలని అనుకున్నా.. సగటున్న నాలుగున్నర లక్షలు పైనే అమ్ముడయ్యాయని అన్నారు. ప్రస్తుతం. ఒక మిలియన్ కంటే ఎక్కువ టిన్లు నిల్వలు ఉన్నట్లు తెలిపారు.

## ఆ గ్రామ జనాభా 1,500..

## 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!



**ముంబై:** ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెండురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవలం మూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యాయి. కాగా, ఈ విషయం తెలిసి జిల్లా ఆరోగ్య అధికారులు షాక్ అయ్యారు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననాలు, ఏడు మరణాలు గ్రామ పంచాయతీ పరిధికి వెలుపల ఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత కిరీట్ సోమయ్య బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం. అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జజుూా) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం..

## భారత్‌కు పెనుముప్పు



బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు. దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలించిందని ఆయన అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కష్టకాలం ముగిసింది..

## అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం



ఇండిగోలో తలెత్తిన సంక్షోభంపై ఆ సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ స్పందించారు. ఈ మేరకు ఉద్యోగులకు ఓ వీడియో సందేశాన్ని పంపారు. కష్టకాలం ముగిసిందని తెలిపారు. సంక్షోభం సమయంలో తమకు అండగా నిలిచిన సిబ్బందికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతేకాదు.. ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమిష్టి కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. 'కష్టకాలం ముగిసింది. అతిపెద్ద సవాలును అధిగమించాం. ఇండిగో ఉద్యోగులు, మేము ఒకరికొకరం మద్దతుగా నిలిచి ఈ తుఫాన్‌ను ఎదుర్కొన్నాం. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు' అని తెలిపారు. అంతేకాదు.. పలు కారణాలు ఒక్కసారిగా ముంచుకురావడంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చినట్లు చెప్పారు. డిసెంబర్ 9నాటికి పరిస్థితులు చక్కబడతాయని ఉద్యోగులకు తెలియజేసినట్లు చెప్పారు. ఆ తర్వాత సంస్థ తన షెడ్యూల్‌ను పునర్నిర్మించుకుందని అన్నారు. సంస్థను మరింత దృఢంగా తీర్చిదిద్దడంతో పాటు సమస్యకు కారణాలు అన్వేషించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. సమస్యకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు విదేశీ నిపుణుడిని రంగంలోకి దింపిన విషయాన్ని కూడా సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి అంతరాయాలు ప్రపంచంలోని పెద్ద విమానయాన సంస్థలను కూడా ప్రభావితం చేసినట్లు గుర్తు చేశారు. ఇలాంటి కొన్ని సంక్షోభ పరిస్థితులు మన వ్యవస్థలను బలోపేతం చేయడానికి కూడా సాయపడతాయని అభిప్రాయపడ్డారు. సంక్షోభానికి గల కారణాలను విశ్లేషించి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలని, వారు బాధ్యతలపై దృష్టిపెట్టాలని సూచించారు. 'సంస్థలో ప్రస్తుతం 65 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. సంస్థ ఇప్పటివరకు 850 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలను ప్రపంచానికి అనుసంధానిస్తూ అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తోంది. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో.. ఆ విధంగానే భారత్‌లో సేవలందిస్తూనే ఉంటాము'

# కమలంలో లీక వీరులు ఎవరు?




**హైదరాబాద్ :** "మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దని చెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం".. అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలిసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలిసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే.ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు.

దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది.బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ..

మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్‌గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా మోదీ ఆదేశించినా పట్టించుకోకపోవడం విచారకరం అంటూ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఐతే ఇక్కడే కొత్త చర్చ జరుగుతోంది. మోదీతో మీటింగ్ వివరాలు బయటపెట్టిన వాళ్లను మెంటల్‌గాళ్లు అంటూ కిషన్ రెడ్డి సంభోదించారంటే.. విషయం ఎంత సీరియస్సో.. జాతీయ నాయకత్వం ఎలాంటి తీరుతో ఉందో అర్థం అవుతుందనే చర్చ.. సొంత పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా.. మోదీ సమావేశ విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీగా మారింది. ప్రధానితో సమావేశం అయిన వారిలో.. తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ఎంపీలు కూడా ఉన్నారు. ఇందులో సమావేశ వివరాలను బయటపెట్టాల్సిన అవసరం ఎవరికి ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారని తెలుస్తోంది. కర్ణాటక, కేరళ ఎంపీలకు.. తెలుగు రాష్ట్రాల్లో మీడియా ప్రతినిధులతో పెద్దగా పరిచయం ఉండే అవకాశం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల ఎంపీలే.. ఈ విషయాలను బయటపెట్టి ఉంటారనే డిస్కషన్ నడుస్తోంది. దీంతో లీకు వీరుడు ఎవరనేది తెలుసుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు ఉన్నారట. మరి అది ఎవరో తెలిస్తే.. అసలు విషయం తేలితే.. ఎలాంటి చర్యలు ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది.

# పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్




**హైదరాబాద్ :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ జరిగింది. చివరి విడత పోలింగ్ బుధవారం పూర్తయింది. అయితే, పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మూడు విడతల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన సర్పంచ్ లు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. అయితే, ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలనుసైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ భావిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వానికి చెప్పిందని సమాచారం. దీంతో ఈ నెలాఖరులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు.. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందట. అన్నీ అనుకూలిస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంలోని ముఖ్యులు పేర్కొంటున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని పల్లె ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని నిరూపించింది. ఇదే వేడిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ ప్రాంత ప్రజలుసైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చునని కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మున్సిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే తొలుత మున్సిపల్, ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

# ఐదు నెలలు కావస్తున్నా పెంచిన స్టైఫండ్ ను ఇవ్వడం లేదు

**ప్రొసిడింగ్స్ కేవలం పేపర్లకు మాత్రమే పరిమితం..**
**ప్రశ్నిస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తూ విద్యార్థులను విధిస్తున్నారు..**
**స్టైఫండ్ పెంచుతామని ప్రొసిడింగ్స్ ఇచ్చారు..**
**లేనిపక్షంలో యూనివర్సిటీని దిగ్బంధం చేస్తాం..**
**పీజీ,పీహెచ్ డీ విద్యార్థులు**




**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీజీ,పీహెచ్ డీ విద్యార్థులకు నెల నెల ఇచ్చే స్టైఫండ్లు పెంచాలని విద్యార్థులు ఆందోళన చేస్తున్న వర్సిటీ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతున్న వ్యవసాయ వర్సిటీ ఉన్నతాధికారులు తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా స్టైఫండ్ మాత్రం పెంచడం లేదన్నారు. విద్యార్థులు ఇటీవల కాలంలో చేసిన నిరసనలకు దిగి వచ్చిన వర్సిటీ యాజమాన్యం పీజీ విద్యార్థులకు 20నెలల పాటు నెలకు రూ.5వేలు ఇచ్చే స్టైఫండ్ ను 24 నెలల పాటు నెలకు రూ.12 వేలుగా పెంచుతామని,2025 ఆగస్టు 13న ప్రొసిడింగ్స్ నెంబరు 30296/ఏసీఏడి/ఏ1/ 2025 -26ను విడుదల చేశారన్నారు.ఐదు నెలలు కావస్తున్నా పెంచిన స్టైఫండ్ ను ఇవ్వడం లేదన్నారు.అదే మాదిరిగా పీహెచ్ డీ విద్యార్థులకు 25నెలల పాటు ప్రసుతం నెలకు ఇస్తున్న రూ.7వేలను36 నెలల పాటు నెలకు రూ.15వేలు పెంచుతామని చెప్పారన్నారు.అవి కూడా ఇవ్వడం లేదన్నారు. అదికారులు ఇచ్చిన ప్రొసిడింగ్స్ కేవలం పేపర్లకు మాత్రమే పరిమితమైనాయన్నారు.ప్రశ్నిస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్నారని విద్యార్థులు మండిపడ్డారు.ఇప్పటికైనా యూనివర్సిటీ ఉన్నత అధికారులు విద్యార్థులకు స్టైఫండ్ పెంచే విషయమై ఆలోచించి న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనివర్సిటీని దిగ్బంధం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు.

## రాజేంద్రనగర్ లో విశ్రాంత ఉద్యోగుల సమావేశం




**రాజేంద్రనగర్,డిసెంబర్18 (సూర్యరేఖ)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం అందరం ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ యూనిట్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎంవై.డానియేల్ అన్నారు. రాజేంద్రనగర్ యూనిట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పెన్షనర్స్ డేలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నాగయ్య,కనకమామిడి జంగయ్య,ఎం. నయీమ్ తదితరుల సహకారంతో విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల సదుపాయాలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానన్నారు.విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అందరం కలసి కట్టుగా వాటి పరిష్కారానికి క ృషి చేయాలన్నారు.విశ్రాంత ఉద్యోగుల భవనం ఏర్పాటుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని సమావేశంలో తీర్మాణం చేశారు.విశ్రాంత ఉద్యోగులకు ఒక గ్రంధాలయం,ప్రతి రోజు కూర్చోవడానికి ఒక భవనం అవసరం అన్నారు. సభ్యులందరితో మాట్లాడి విశ్రాంత ఉద్యోగులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తామన్నారు.ఈ సందరరేగా విశ్రాంత ఉద్యోగులందరిని సన్మానించారు.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యదర్శి బాలక్రిష? బాబన్న,శంకర్,పి.రవికుమార్,మల్లేశ్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి నస్పూర్ లో పులి సంచరిస్తున్నట్లు ఫేక్ వీడియో..





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,డిసెంబర్18 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా సిసిసి నస్పూర్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఓ వ్యక్తి ఫేక్ వీడియోను ఏఐ కంప్యూటరైసేడ్ ఫోటో పెట్టి సిసిసి నర్సపూర్ లో పులి తిరుగుతున్నట్లు వీడియోను క్రియేట్ చేసి గురువారం వాట్సాప్ లలో పంపించాడు.ఈ వీడియో తో భయభ్రాంతులకు గురైన స్థానిక ప్రజలు హుటాహుటిన స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు అక్కడికి చేరుకొని దాదాపు రెండు మూడు గంటల పాటు శ్రమించిన ఎలాంటి పులి ఆనవాళ్లు కనిపించలేదు.అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి వీడియోను వాట్సాప్ లో పంపించిన అటువంటి వ్యక్తి సాయికిరణ్ విచారించగా తాను ఏఐ పరిజ్ఞానంతో ఫేక్ వీడియోను తయారుచేసి వేశానని తన తప్పును ఒప్పుకున్నాడు.దీనితో అటవీ శాఖ అధికారులు అతనిపై తప్పుడు సమాచారం అందించి ప్రజలకు బ్రాంతులకు గురి చేసినటువంటి సాయికిరణ్ పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎఫ్ఆర్ఓ రత్నాకర్, డీఎఫ్ఓ తెలిపారు.ఇది ఫేక్ వీడియో అని ఎవరు భయపడవలసిన అవసరం లేదని, ఇలాంటి అడవి జంతువులు కనబడితే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఉన్నత అధికారి,డిఎఫ్ఓ పర్యవేక్షణ అధికారి రత్నాకర్ సూచించారు.ఇలాంటి ఫేక్ వీడియోలను స ృష్టించి అధికారుల తప్పుదోవ పట్టించడం,ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినటువంటి వ్యక్తులకు చట్టరీత్యాచార్యులు తప్పవని హెచ్చరించారు.

## రామంతాపూర్ గ్రామపంచాయతీని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా..

**సర్పంచ్ భవాని రఘుపతిసౌందర్య**



**మాసాయిపేట,డిసెంబర్18 (సూర్యరేఖ)** రామంతాపూర్ గ్రామపంచాయతీని అభివ ృద్ధి బాటలో నడిపిస్తానని సర్పంచ్ భవాని రఘుపతిసౌందర్య అన్నారు.ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. .తనను అత్యధిక ఓట్లతో గెలిపించిన ప్రజలందరికీ హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో చేసిన సేవలను గుర్తించి మమ్ములను గెలిపించిన వారందరికీ క ృతజ్ఞతలు తెలిపారు.

**-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం..**

రామంతపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చుంచు మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన భవాని రఘుపతిసౌందర్య బుధవారం సాయంత్రం శాలువా కప్పి సన్మానం చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమడుగు సంతోష్, చుంచు శ్రీకాంత్, చుంచు మధుమోహన్, కొండమడుగు జగదీష్,కొండమడుగు సుభాష్ చంద్రబోస్,మాసాయిపేట సాయిప్రసాద్,లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బోనీ కొట్టిన ఆమ్ ఆద్మీపార్టీ

**మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు**

**హైదరాబాద్,డిసెంబర్18(సూర్యరేఖ)** తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఘనంగా ప్రవేశించి ఒక సర్పంచ్,రెండు వార్డ్ మెంబర్ స్థానాలను గెలుచుకుంది.ఈ విజయాలు ఆప్ చీఫ్ నేషనల్ స్పోక్స్‌పర్సన్, తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్,అడ్వొకేట్ ప్రియాంక కాకర్ జీ,ఇన్‌చార్జ్ కన్వీనర్ డా.దిద్ది సుధాకర్ నాయకత్వంలో సాధ్యమయ్యాయని ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు తెలిపారు.గురువారం లిబర్టీ సమీపంలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకురాళ్ళు సుధారాణి,రమ్యగౌడ్,లతో కలసి ఆమె వివరాలు వెల్లడించారు.నల్గొండ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.కే.ఆర్.అంసారీ సాహబ్ నాయకత్వంలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్ద ఊర గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఈసమ్ రమేష్ 279 ఓట్లు సాధించి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిని 3ఓట్ల తేడాతో ఓడించి విజయం సాధించారన్నారు.నిర్మల్ జిల్లా అధ్యక్షులు జనాబ్ సయ్యద్ హైదర్ సాహబ్ నాయకత్వంలో కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ నియోజకవర్గం,కౌటాల మండలం,




కనికి గ్రామంలో జరిగిన వార్డ్ మెంబర్ ఎన్నికల్లో జాది విజయకాంత్ 34 ఓట్లు సాధించి బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థిని 13ఓట్ల తేడాతో ఓడించారని తెలిపారు.అదేవిధంగా నిర్మల్ జిల్లా అధ్యక్షులు జనాబ్ సయ్యద్ హైదర్ సాహబ్ నాయకత్వంలోనే నిర్మల్ నియోజకవర్గం/జిల్లా,నర్సాపూర్ గ్రామంలో జరిగిన వార్డ్ మెంబర్ ఎన్నికల్లో జనాబ్ సయ్యద్ హుస్సేన్ సాహబ్ 68 ఓట్లు సాధించి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిని 22 ఓట్ల తేడాతో ఓడించారన్నారు.నల్గొండ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.కే.ఆర్. అంసారీ సాహబ్ నాయకత్వంలో నల్గొండ జిల్లా నక్రేకల్ నియోజకవర్గం,చందనపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో శ్రీమతి యారా లలిత 371 ఓట్లు సాధించి రన్నర్-అప్ గా నిలిచారన్నారు. కాంగ్రెస్ మద్దతు అభ్యర్థితో 163 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.ఆప్ తెలంగాణ మాజీ స్టేట్ కన్వీనర్ బుర్ర రాముగౌడ్ నాయకత్వంలో కరీంనగర్ జిల్లా ధర్మపురి నియోజకవర్గం,ఈతపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బి.రేణుక 778 ఓట్లు సాధించి రన్నర్-అప్ గా నిలిచారన్నారు. కాంగ్రెస్ మద్దతు అభ్యర్థితో 23 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారని వివరించారు. తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ వేగంగా విస్తరిస్తూ బలమైన పునాదులు వేస్తోందన్నారు.పంజాబ్‌లో ఆప్ విజయం పరంపర కొనసాగుతోందని ప్రకటించారు.ఈ విజయాలు తెలంగాణ ప్రజలు నిజంగా ఒక ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని పంజాబ్ ప్రభుత్వంలో సర్దార్ భగవంత్ మాన్ సింగ్ జీ పాలన,అలాగే అరవింద్ కేజ్రీవాల్ జీ నాయకత్వంలోని చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ పనితీరును చూసి ఆప్‌లో ఆశను చూస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలు బీజేపీని పూర్తిగా తిరస్కరించి దాన్ని మూడో స్థానానికి పరిమితం చేశారన్నారు. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని సూచిస్తోందని గుర్తు చేశారు. రాబోయే ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు పోటీ చేయడానికి ఆప్ తెలంగాణ సిద్ధమవుతోందని తెలిపారు.

# భీమారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరసిస్తూ ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసన

**రాజేంద్రనగర్,డిసెంబర్18 (సూర్యరేఖ)** భీమా రంగంలో 100శాతం శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరసిస్తూ గురువారం నగరంలోని సచివాలయం వద్దగల ఎల్ఐసి ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగులంతా కలిసి ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... లోక్ సభలో ప్రవేశపెట్టిన సబ్కా బీమా సబ్కా రక్ష సవరణ బిల్లు ప్రజాహితాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు.భీమారంగంలో నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం ద్వారా




భారత దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు.దీంతో పాలసీదారునికి ఎలాంటి లాభం లేదన్నారు.ఈ విధానంతో విదేశీ మూలధనం భారతదేశపు పొదుపులపై అత్యంత ప్రభావం చూపుతుందన్నారు.ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేని ఎడల రానున్న రోజుల్లో భీమా రంగంలోని ఉద్యోగులమంతా కలిసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వందలాది మంది ఉద్యోగులు పాల్గొని తన తమ సంఘీభావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐబిఈఏ నాయకులు సిహెచ్ వెంకటాచలం ఏఐబిఓసి నాయకులు రూపామ్ రాయి,ఎన్ సిబిఈ నాయకులు చంద్రశేఖర్,రాజ్ కుమార్ ఫెడరేషన్ ఆఫ్ ఎల్ఐసి క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్ మిశ్రా నాయకులు రాజేష్ కుమార్,సంజయ్ కుమార్ ఖాన్ దేబాసిస్,బసు చౌదరి తోపాటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

**రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం..**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,డిసెంబర్18(సూర్యరేఖ)** ఈ నెల 21వ తారీఖు (ఆదివారం) నిర్వహించబడనున్న జాతీయ మెగాలోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా,రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు.రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కుటుంబపరమైన వైవాహిక కేసులు,బ్యాంకు బకాయిల వసూలు విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు."రాజీయే రాజమార్గం" అని చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేయవద్దని జుడీషియల్ శాఖ అందించిన ఈఅవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని కమిషనర్ సూచించారు.పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి,రాజీ పడదగిన కేసులను గుర్తించాలని,ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో



రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

**లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు..**

ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యమని, లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుందని,ప్రతి కేసులో న్యాయమూర్తులు న్యాయవాదులు,సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుందని అన్నారు.ప్రజలు,పోలీస్‌లు,న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే,చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో నమ్మించి మోసం చేసావ్.?.



**కొల్చారం,డిసెంబర్18( సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో ప్రజలు..సర్పంచ్ అభ్యర్థులను..వార్డు మెంబర్లను..నమ్మించి మోసం చేశారు.డబ్బులకు ఆశపడి ప్రజలను సేవ చేసే నాయకులను..ఓడించి మామూలు వ్యక్తులను గెలిపించారు.కొల్చారం మండలం చిన్న గణపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జరిగింది.డబ్బులకు ఆశపడి వాళ్ల అవసరాలు ఉన్నప్పుడు మా గ్రామ పెద్దలను వాడుకొని..గ్రామ పెద్దలకి చుక్కెదురు చూపించారు.. ఇకనుంచి మా గ్రామ మాజీ పెద్దలు దయచేసి మనల్ని ఓడించిన వారికి ఎటువంటి సాయం అందించకుండా గ్రామ ప్రజలు ఎటు పోతే ఏమైపోని అని ఆలోచించి ఇకనుంచి చిన్న ఘనపూర్ గ్రామంలో ఎటువంటి గొడవలు జరిగిన అక్కడికి వెళ్లకుండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వాడు మెంబర్లు..గ్రామ పెద్దలు మాజీ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి.. రాజిపేట బాగారెడ్డి..ఇకనుంచి చిన్న గణపురం గ్రామంలో ఏటువంటి సమస్యలు జరిగిన పోకూడదని చిన్న ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు వేడుకుంటున్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి ఓడిపోయిన వార్డుల ఆవేదన..దయచేసి చెప్తున్నాము.చిన్న ఘనపూర్ గ్రామంలో మనకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ పెద్దల మాట వినకుండా..చిప్పి లీడర్లు చిల్లర రాజకీయాలు..గత 40 సంవత్సరాలు..అనుభవం ఉన్న నాయకుడిని విడిచి..చిన్న ఘనాపూర్ గ్రామంలో చిల్లర రాజకీయ నాయకులు కలిసి సీనియర్ నాయకులకు దెబ్బతీశారు.ఇప్పటికైనా ఆలోచించండి..చిన్న ఘనపూర్ గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా సీనియర్ నాయకులు..వెళ్లకూడదని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, వార్డు మెంబర్ల ఆవేదన.? ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు..

## పోలీస్ అధికారుల సేవలను అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్


**మంచిర్యాల,డిసెంబర్18(సూర్యరేఖ)** క్రమశిక్షణ,అప్రమత్తతతో సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలిగామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిగా శాంతియుత వాతావరణంలో ముగిశాయని ఆయన గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం,ప్రోత్సాహం అందించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ భూక్యా రామ్ రెడ్డి,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌ల సారథ్యంలో అదనపు డీసీపీ(అడ్మిన్)కే.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్,పెద్దపల్లి ఏసీపీ జి.క ృష?,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ తెలిపారు.ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో,దూరద ృష్టి, సమర్థవంతమైన నాయకత్వం, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా నిష్పాక్షికంగా,శాంతియుతంగా సాగిందని ఆయన చెప్పారు.ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి,పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు,మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ,చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించగలిగామని చెప్పారు.సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, చెక్‌పోస్టులు,పికెట్స్, పెట్రోలింగ్,ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం,రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభావవంతంగా నిలిచాయని తెలిపారు.డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు,ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారని అన్నారు. నామినేషన్ నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు.చలి తీవ్రత లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేఛగా వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి సిబ్బందికి కమిషనర్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు అండగా, రక్షణగా నిలుస్తున్నాయనే నమ్మకం ప్రజలలో మరింత బలపడుతోందని పేర్కొన్నారు.ఇదే సేవాభావం క్రమశిక్షణ నిబద్ధతతో రాబోయే ఎన్నికలలోను,శాంతిభద్రతల పరిరక్షణలోను,నేరాల నియంత్రణలోను ప్రజల భద్రతలోను అందరూ సమన్వయంతో సేవలందించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆశాభావం వ్యక్తం చేశారు.

# గండిపేట్ లో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలి

## భారత రాష్ట్ర సమితి నాయకులు



**గండిపేట్,డిసెంబర్18(సూర్యరేఖ)** గండిపేట్ జలాశయంలో వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించి గండిపేటను సంరక్షించాలని కోరారు. ఈ మేరకు గండిపేట్ జలాశయాన్ని బీఆర్ఎస్ నాయకులు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గండిపేట నుంచి క్యాండ్యూట్ కాలువ ద్వారా మంచినీటి సరఫరాను హైదరాబాద్ ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేస్తామని ప్రభుత్వం హెచ్చరిక జారీచేసిందని,ఇప్పుడు పరిస్థితులు అనుకూలించక అక్కడ నుంచి వచ్చే నీటి సరఫరా రాని పరిస్థితిలో నీటి ఎద్దడిని తట్టుకొని ప్రజల దాహార్తికి గండిపేట నీరే ప్రజలకు శరణ్యమన్నారు. కానీ కొందరు అసాంఘిక శక్తులు త్రాగు నీటి జలాశయమైన గండిపేటలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్థాలను తెచ్చి వేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తపరిచారు. అందుకు కారణమైన వారిపై కఠినాతి కఠిన చర్యలు తీసుకోవాలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. గండిపేట జలాశయ సంరక్షణ బాధ్యత అధికారులదేనని అన్నారు. వారు నిమ్మకునీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రమన్నారు. కావున అధికారులు చర్యలు చూస్తూ ఉదాసీనత చూపుతున్న సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## స్పష్టమైన విధానం లేకుండ ఇష్టమొచ్చినట్లు డీలిమిటేషన్ ఏర్పాటు..



**హైద్రాబాద్,డిసెంబర్18(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్పష్టమైన విధానం లేకుండా డీలిమిటేషన్ పేరుతో డివిజన్లను ఇష్టమొచ్చినట్లుగా ఏర్పాటు చేశారని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ల ఏర్పాటులో జరిగిన తప్పిదాలపై దేవర వంశీ మాట్లాడుతూ...డివిజన్ ఏర్పాటు మొత్తం గందరగోళంగా ఉందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఆఫీసులలో కూర్చొని వారికి తోచినట్లు డివిజన్ లను ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. డివిజన్ల సరిహద్దులలో కూడా పారదర్శకత లేదన్నారు. అంత హరిబరిగా ఓ.ఆర్.ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు కార్పొరేషన్ లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసి 150 ఉన్న డివిజన్ లను 300కు పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేవర వంశీ ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో ఒక్కసారిగా అలజడి

### 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో వరుస హత్యలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు చోటు చేసుకోవడం కలకలం రేపింది. రేయి?పగలు తేడా లేకుండా జరుగుతున్న ఈ హత్యలు, నగరంలో శాంతి భద్రతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ హత్యలు నడిరోడ్డుపైనే జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ హత్యలలో ఎక్కువ శాతం ప్రతీకార దాడులే కావడం గమనార్హం. పాత కక్షలు, వ్యక్తిగత విరోధాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, పరువు హత్యలు వంటి కారణాలతో నిందితులు హత్యలకు పాల్పడుతున్నారు. ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాల్లో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కత్తులు, తుపాకులు వంటి ఆయుధాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ తెచ్చుకుంటున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ 9 హత్యల కేసుల్లో మొత్తం 32 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన పెద్దకోరుకొండి గ్రామ నూతన మహిళా సర్పంచ్ దేవవరపు నాగమణి

**నాగమణిని శాలువాలతో సత్కరించిన మంత్రి పొంగులేటి డాక్టర్ మట్టా దయానంద్**


**గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నూతన గ్రామ మహిళా సర్పంచ్ నాగమణి**



**ఖమ్మం,డిసెంబర్18(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధి పెద్ద కోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికలలో మహిళ స్వతంత్ర అభ్యర్థిగా (పొంగులేటి వర్గం) ఘన విజయం సాధించారు. దేవవరపు నాగమణి గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమెకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా మంత్రి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నాగమణికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ...నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దకోరుకోండి గ్రామ ప్రతి ఓటరుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వెనుక నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవవరపు సత్యనారాయణ దేవవరపు అభిలాష్, బాలశౌరి మెదరమెట్ల రాము మా గెలుపుకు కృషి చేసిన వాకీ ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్18(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు లక్ష్మికి రూ.26 వేలు, సహినా సుల్తానా కి రూ 57వేలు,నరసింహ రూ. 25 వేలు,సక్కుబాయి తరణి కి రూ.41వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం సీనియర్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి,ఆగం రెడ్డి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫిక్ హెచ్ఆర్ మోహన్‌బజార్ నవీన్ గౌడ్,బుల్లెట్ అశోక్,అఫ్జల్,వహీద్ నాయకులు పాల్గొన్నారు

## సర్పంచ్ వార్డుసభ్యులను సన్మానించిన తన్నీరు హరీష్ రావు



**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండలంలోని స్థానిక గ్రామ గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ వార్డు మెంబర్లు మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,లను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికలలో గెలుపు ఓటములు చెందిన వారిని హరీష్ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎన్నికలలో గెలుపు ఓటమిలో సహజమని ఓడిపోయిన వారు బాధ పడొద్దని వారికి భరోసా ఇచ్చారు. నేటి ఓటమి రేపు గెలుపుకు నాంది అవుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, రానున్న ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మద్దతుగా ఉంటారని వారి దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,తో పాటు నిజాంపేట మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండల పరిధిలోని జెడ్ చెరువు తండా గ్రామానికి చెందిన రమావత్ రాజేష్,అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలలో పాల్గొని రూ.7500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబు,ఉపసర్పంచ్ రతన్ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలి తీవ్రతకు మంటలు కాస్తున్న ప్రజలు..




**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా గత 15 రోజుల నుండి చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు. ఈ చలి తీవ్రత నుండి కాపాడుకునేందుకు మరికొందరు మంటలు కాస్తున్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో చలి తీవ్రత బాగా ఉంటుందన్నారు. ఈ చలికి చిన్న పిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని బయటకు వెళ్లే సమయంలో తప్పకుండా స్వెటర్ లు ధరించాలని, తప్పకుండా ఆరోగ్యరీత్యజాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ధన్వాడలో అంజయ్యను సన్మానించిన బీఎస్పీ నాయకులు



**ధన్వాడ,డిసెంబర్18 (సూర్యరేఖ)**ధన్వాడలో పదో వార్డ్ మెంబర్ గా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన అంజయ్యను గురువారం బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది ప్రజలకు ఇంకా సేవ చేయాలంటూ బిజెపి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు ఎలిగెండ వెంకటేష్,గుర్రం రాజు, జడల బాలరాజు,అరవింద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ..

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ





**ధన్వాడ,డిసెంబర్18(సూర్యరేఖ)** స్వామి అయ్యప్ప..శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు బంగారం అంటూ కరిమళ వాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ /హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహాపడి పూజామహోత్సవం ధన్వాడలో వైభవంగా నిర్వహించారు. ధన్వాడ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి నామస్మరణతో ధన్వాడ మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు. భక్తులు,ఆడపడుచులు నాయకులు, యువకులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్య హత్య

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీకి చెందిన వారు..?
గడ్డం ప్రసాద్ నిర్ణయం ప్రకారం ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారు.
మండిపడ్డ భారతీయ జనతా పార్టీ మైలార్ దేవులపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి సూరెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయం ప్రకారం ఐదుగురు ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారని భారతీయ జనతా పార్టీ మైలార్ దేవులపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో ఉన్నామని చెప్పుకుంటున్న ఐదుగురు ఎమ్మెల్యాలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టంగా చెప్పారన్నారు. మరి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఏ పార్టీకి చెందినవారని ప్రశ్నించారు.పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధమైనదని,స్పీకర్‌పై ఒత్తిడి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ ఇలాంటి తీర్పును ఇప్పించిందని ఆరోపించారు.ప్రకాశ్ గౌడ్ ప్రజలతో రాజకీయ నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి చేరలేదని చెప్పడం దుర్మార్గమన్నారు.ప్రజలు దీనిని సమర్ధించరని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని అవమానించిందని మండిపడ్డారు.గతంలో బీఆర్ఎస్ కూడా ఇదే విధమైన విధానాలను అవలంభించి ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజాస్వామ్యంపై మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు.రాజ్యాం గానికి కట్టుబడి ఉండాల్సిన స్పీకర్‌పై ప్రభావం చూపి ఈ తరహా నిర్ణయం తీసుకునేలా చేశారని కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజేంద్రనగర్ ప్రజలకు మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు.ఏళ్ల తరబడి రాజేంద్రనగర్‌లో అభివృద్ధి అనే మాటే కనిపించడం లేదని వివరించారు. రోడ్ల డ్రైనేజ్, మౌలిక సదుపాయాలు పట్టించుకోకుండా షాప్ ఓపెనింగ్స్,పెళ్లిళ్లు,ఫంక్షన్లు అటెండ్ కావడమే ఎమ్మెల్యే రాజకీయమా అని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై ఎమ్మెల్యేకు శూన్యమైన ఆసక్తి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజలకు నిజాయితీ



బాధ్యత,అభివృద్ధి కావాలని,మోసం కాదన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా టి.ప్రకాశ్ గౌడ్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రులు వైద్యమందించాలి

**ప్రదాని నరేంద్రమోదీ ఉత్తర్వులు..**
**గాయపడ్డ చెంచు జాతి కుటుంబానికి వైద్యం చేయకుండా**
**దుర్వాసన వస్తుందని ఆసుపత్రి బయటకు,మనవత్వమా నీవెక్కడా.?**

**హైద్రాబాద్,డిసెంబర్18 (సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చెంచు జాతికి చెందిన కుటుంబానికి వైద్యం చేయకుండా,దుర్వాసన వస్తుందని ఆసుపత్రి బయటకు పంపించిన నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్వాకంపై జియగూడ భావసార్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు ఆదోనే మాణిక్ ప్రభూ ఆందోళనతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదోనే మాణిక్ ప్రభూ మాట్లాడుతూ...ఓటు హక్కును వినియోగించుకొని వస్తుండగా,దుప్పలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాడుగులపల్లి చర్లగూడకు చెందిన చెంచు జాతి కుటుంబం సాయంత్రం నాలుగు గంటలకు గాయాల పాలై ఆసుపత్రికి వెళ్తే దుర్వాసన వస్తుందని,ఫస్ట్ ఎయిడ్ చేసి బయటకు పంపించిన సిబ్బంది నిర్వాకంపై



ఆగ్రహం వ్యక్తం చేశారు.నడవలేని స్థితిలో ఉన్నామని,అడ్మిట్ చేసుకోవాలని కుటుంబసభ్యులు వేడుకున్నా పట్టించుకొని సిబ్బంది నల్గొండ ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై వండిపడ్డారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులకు ఎలాంటి షరతులు లేకుండా గాయపడ్డ బాధితులను ప్రభుత్వ,ప్రవేట్ ఆసుపత్రులు తేడాలేకుండా చేర్చుకొని వైద్యం అందించాలని ప్రదాని నరేంద్రమోదీ ఉత్తర్వులు



ఉన్నా బేఖాతర్ చేసిన నల్గొండ ప్రభుత్వాసుపత్రి సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాణిక్ ప్రభూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యూరియా అందించండయ్యా!






## రైతుల వేడుకోలు
## ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం

**నిజాంపేట,డిసెంబర్18 (సూర్యరేఖ)** వర్షాకాలం వేసిన పంటలకు సకాలంలో యూరియా అందించగా రైతులు నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వ అధికారులు చీమకుట్టినట్టు కూడా వ్యవహరించలేదు.యాసంగి పంటలకు గాను ప్రభుత్వం రైతులకు సకాలంలో అధికారులు యూరియాను అందించక చెప్పిన మాటను పెడచెవిన పెట్టినట్టుగా ఉందని అన్నదాతలు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో రైతులు సొసైటీ,వర్ష ట్రేడర్స్ వద్ద రైతులు యూరియా కోసం క్యూలైన్ లో రైతులు పడి కాపులు కాస్తున్నారు.రైతులకు యూరియా అందించే విషయంలో ప్రభుత్వ అధికారులు నాయకులు విఫలమయ్యారని.యూరియా విషయంలో పట్టించుకోకపోవడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో రైతులకు యూరియా అందించలేకపోయారని ఈ యాసంగి పంటలకు గాను ముందస్తు చర్యగా యూరియా విషయంలో ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందో అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న అధికారులకు చలనం కూడా కలగకపోవడం రైతులు చేసుకున్న దురదృష్టమా అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందని ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులు చొరవ చూపి రైతులకు సకాలంలో యూరియా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

## శ్రీఅయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,డిసెంబర్18(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ గణేష్ నగర్ లో సాయి సుచరిత్ర ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీఅయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అయ్యప్పస్వామి కటాక్షం అందరి మీద ఉండాలని, ఉప్పల్ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ ప్రయోజనాల కోసం పథకాన్ని పేరు మర్చి వాడుకోవడం సరికాదు..

**కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షులు గజ్రే కిషన్**



**హైద్రాబాద్,డిసెంబర్18 (సూర్యరేఖ)** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంను రద్దు చేసి వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్ వీబీజీ రామ్ జీ బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ ఎస్సీసెల్ అధ్యక్షులు గజ్రే కిషన్ తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా గజ్రే కిషన్ మాట్లాడుతూ... రాజకీయ ప్రయోజనాల కోసం పథకానికి గల గాంధీ పేరును మర్చి వాడుకోవడం సరికాదన్నారు.ఉపాధి హామీ పథకం రద్దు,జాతిపిత మహాత్మాగాంధీ పేరు తొలగింపును గజ్రే కిషన్ తీవ్రంగా ఖండించారు. నిధుల ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై వేయబోతున్న వీబీజీ రామ్ జీ పథకం వద్దే వద్దు అంటూ నినదించారు.పట్టణ,గ్రామీణ పేదలకు జీవనాధారమైన ఈ పథకం పేరు మార్చడం దేశ చరిత్రను,పేదల హక్కులనుతుంగలో తొక్కినట్లేనని విమర్శించారు.రాజకీయ ప్రయోజనాల కోసం పథకాన్ని వాడుకోవడం సరికాదని,కేంద్రం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని గజ్రే కిషన్ హెచ్చరించారు.

## విరిగిన మ్యాన్హోల్ కవర్ ప్రజల ప్రాణాలు హరించే ముప్పు ఉంది..



**హైద్రాబాద్,డిసెంబర్18(సూర్యరేఖ)** కార్వాన్ నుండి రాంసింగ్ పురా నల్లపోచమ్మ ఆలయం ప్రధాన రోడ్డు,పరిసర బస్తీల ప్రజలకు ఇదే ప్రధాన కావడం,రోడ్డు మధ్యలో విరిగిపోయిన మ్యాన్హోల్ మూత మరమ్మతులో జరుగుతున్న జాప్యంపై భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు డిజ్వర్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నల్లపోచమ్మ దేవాలయం పక్కనే రాంసింగ్ పుర నుంచి కార్వాన్ గణేష్ ఘాట్ వెళ్లే రోడ్డులో రోడ్డు మధ్యలో విరిగిన మ్యాన్హోల్ కవర్ మరమ్మతుల్లో జాప్యంపై వేళ సంఖ్యలో వచ్చి పోయే వారు,చిన్నారులు,వృద్ధులు అందులో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక వాసులతో డిజ్వర్ సింగ్ ఆందోళనకు దిగారు.నాణ్యత లేని మ్యాన్హోల్ కవర్లను కాంట్రాక్టర్లు వేస్తున్నారని,అవి తరచూ పాడవుతు న్నాయని,ఈ మధ్యకాలంలో భూగర్భ డ్రైనేజీ వేసినప్పుడు మ్యాన్హోల్ కవర్ శారని స్థానికులు వాపోతున్నారు.సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే పరిష్కరించాలని డిజ్వర్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

## బెల్లంపల్లిలో అసంపూర్తి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి..

**దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు..వాటర్ ట్యాంకర్లతో నీరు చల్లాలి**
**ఎంసిపిఐయు పార్టీ డిమాండ్.**



**బెల్లంపల్లి,డిసెంబర్18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఎంసిపిఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంటా నుంచి ఏరియా ఆసుపత్రి వరకు చేపట్టిన రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంతో బస్సులు బైపాస్ మార్గంలో వెళ్లాల్సి వస్తోందని,దీంతో ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అదే మార్గంలో దుమ్ము ధూళి అధికంగా ఎగసిపడుతూ ప్రజలను నానా అవస్థలకు గురి చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం,రాకపోకలను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ అధికారులు తక్షణమే చొరవ తీసుకుని రోడ్డు పనులను వేగవంతం చేయాలని,వాటర్ ట్యాంకర్ల ద్వారా నిరంతరం నీరు చల్లి దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, చింటూ,ఆకాష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి





**చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ..**

**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**

**ఉప్పల్,డిసెంబర్18(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ అన్నారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి డివిజన్లోని బ్యాంక్ కాలనీ పార్క్,బాలాజీ ఎన్క్లేవ్ పార్క్,నార్త్ కళ్యాణ్ పురి పార్క్,బాలాజీ ఎన్క్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్,కళ్యాణ్ పురి పార్కుల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ....ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించే విధంగా చిల్కానగర్ డివిజన్ లోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి పార్కులో మంజూరైన పనులను కాంట్రాక్టర్లతో నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యే విధంగా నిరంతర పర్యవేక్షణలో పనులు త్వరతగతిన పూర్తి అయ్యేవిధంగా,నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అన్నీ చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించడం జరిగింది. పార్కులకు వచ్చే డివిజన్ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని పార్కులలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని వాటికి నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. కాలనీవాసులకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్కులను పూర్తిస్థాయిలో అందంగా తీర్చిదిద్దాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మేనేజర్ చారి సూపర్వైజర్ బాలు సూపర్వైజర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలకృష్ణగౌడ్,బంటి గౌడ్,కాలనీ సభ్యులు ఓంకార్ సింగ్ రమణ, శివారెడ్డి, గఫూర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం




**నాచారం డివిజన్లో రూ.71లక్షలతో వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్18 (సూర్యరేఖ)** నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.నాచారంలో రూ. 71లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్,తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. నాచారం డివిజన్ భవానినగర్ లో రూ. 40 లక్షలతో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి,నాచారం ఓల్డ్ విలేజ్లో రూ. 8లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు,ఎర్రకుంటలోని ఎల్బీఎస్ కమ్యూనిటీ హాల్ రోడ్డులో రూ. 23 లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు కార్పొరేటర్ స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో వాడవాడల అభివృద్ధి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదన్నారు.అధికారులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.కేవలం రెండు నెలల కాలంలోనే నాచారంకి సుమారు రూ.9 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. అలాగే నాచారం రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో నాచారం డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలు చిన్నచిన్న శుభకార్యాలు చేసుకోవడానికి వీలుండేలా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను తొందర్లోనే నిర్మించనున్నామని తెలియజేశారు.మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ,అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,నాచారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం ఓల్డ్ విలేజ్ గ్రామ పెద్దలు అలాగే నాచారం సీనియర్ సిటిజన్స్, ఎర్రకుంట బస్తీ వాసులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినవ్?

**ఆస్తుల సంరక్షణ కోసమే అధికార పార్టీతో చెట్టాపట్టాల్..**

**స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే పార్టీ మారిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**ఎమ్మెల్యేను విమర్శించిన మైలార్ దేవులపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోదా పాండుయాదవ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేసిన ప్రకటన నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని మైలార్ దేవులపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ మండి పడ్డారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటన రాష్ట్ర రాజకీయాలలో తీవ్ర చర్చకు దారి తీసిందని వివరించారు. ఐదుగురు శాసనసభ్యులకు ఎలాంటి చట్టబద్ధమైన ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టంగా చెప్పడ్డం జరిగిందన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు తెలియాలన్నారు.స్వార్థ రాజకీయాల కోసం పూటకో పార్టీ మార్చుకుంటూ పబ్బం గడుపుతున్నారని,తను ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నారో తనకే తెలియని అయోమయ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా?ఎందుకు పార్టీ మారవని నిలదీశారు.తన అక్రమస్తులను కాపాడుకోవ డానికి అధికారం ఎక్కడ ఉంటే అక్కడ పార్టీలు మారుస్తున్నారని,ఏళ్ల తరబడి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి ఏమి జరగలేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. పెళ్లిళ్ళకి,పేరంటా లకు తప్ప ఎక్కడ కనిపించడని ఎమ్మెల్యేపై విరు చుకుపడ్డారు. స్థానిక మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఎల్లక్షన్ తప్ప మిగత రోజులలో కనీసం ప్రజలకు మొఖం చూపించే పరిస్థితిలో లేరని విమర్శించారు.ఇప్పటికైనా ప్రకాష్ గౌడ్ ను గెలిపించిన ప్రజలకు ఆయన ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## మైలార్ దేవ్ పల్లిలో దారుణం..అర్ధరాత్రి ఓ రౌడీషీటర్ యువకుడిపై కత్తితో దాడి



**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** నగర శివారు మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది.ఓ రౌడీ షీటర్ రెచ్చిపోయాడు.పాత కక్షలతో ఓ వ్యక్తిపై విచక్షణరహితంగా దాడి చేశాడు.ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి వట్టే పల్లి మహమూదా హోటల్ వద్ద జమిల్ ఒంటరిగా ఉన్నాడని తెలుసుకున్న బాలాపూర్ కు చెందిన రౌడీ షీటర్ సయ్యద్ సోహల్ మహమూదా హోటల్ వద్దకు వచ్చి జమిల్ పై కత్తితో దాడి చేశాడు. సోహల్ దాడితో జమిల్ అక్కడే కుప్ప కూలిపోయాడు. అతను కింద పడిపోగానే సోహల్ ఘటన స్థలం నుంచి పారిపోయాడు. భయభ్రాంతులకు గురైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జమీల్ ను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.జమీల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.రౌడీ షీటర్ సయ్యద్ సోహెల్ కు జమీల్ కు మద్య పాతకక్షలు ఈ దాడికి కారణమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటనకు దీనిపై కేసు నమోదు చేసి గొడవకి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

## రెవిన్యూ డివిజనల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా టి.కరుణాకర్



**ఖమ్మం,డిసెంబర్18(సూర్యరేఖ)** కల్లూరు డివిజనల్ పరిధిలోని మినీ స్టేడియంలో రెవిన్యూ డివిజనల్ సర్వీస్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ అధ్యక్షులు టి.సునీల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు,బి. వెంకటేశ్వర్రావు,ఆధ్వర్యంలో డివిజనల్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది.ప్రెసిడెంట్ తల్లాడ మండల తాహసిల్దార్,టి.కరుణాకర్ రెడ్డి,సెక్రటరీ, డి.కరుణాశ్రీ,సబ్ కలెక్టర్ ఆఫీస్ కల్లూరు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.శ్రీనివాస్ యాదవ్ తాహసిల్దార్ పెనుబల్లి,ట్రెజరర్,పి.ప్రసన్నకుమార్ గిర్దావర్ తాహసిల్దార్ ఏంసూరు,వైస్ ప్రెసిడెంట్ గా కొందరిని జాయింట్ సెక్రెటరీ,ఈసీ నెంబర్ గా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

## మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** నగర శివారులోని హిమాయత్ సాగర్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ లో 2025-27 విద్యా సంవత్సరానికి గాను మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష కోసం ఈ నెల 25వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆసంస్థ ప్రజా సంబందాల అధికారి టి. శివనాగేశ్వర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సు చేయడానికి వయస్సుతో సంబందం లేదని,ఏదైన డిగ్రీ ఉత్తీర్ణులై ఉంటే సరిపోతుందన్నారు.ఈ నెల 28న హిమాయత్ సాగర్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ పబ్లిక్ హెల్త్ యూనివర్శిటీలో అర్హత పరీక్ష ఉంటుందన్నారు. ఈ కోర్సులో హైదరాబాద్ లో 60 సీట్లు,బువనేశ్వర్ లో 30సీట్లు ఉన్నాయన్నారు.ఈ కోర్సు పూర్తి చేసిన వారికి యూనిసెఫ్,వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ లలో ఎపిడమాలోజిస్ట్ లుగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు.ఇతర వివరాలకు సంప్రదించవచ్చన్నారు.

## ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయం..




**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్18 (సూర్యరేఖ)** నారాయణ పేట జిల్లా,మరికల్ మండలం,పసుపుల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండ వ,విడతలో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు 22వ తేదీ అధికారుల సమక్షంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయడానికి రంగులతో ముస్తామవుతున్న పసుపుల గ్రామ పంచాయతీ కార్యాలయం.నూతనంగా ఎన్నుకో బడిన సర్పంచ్ నర్మద రవికుమార్ గౌడ్,ఉపసర్పంచ్ మహేష్ కుమార్ వీరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# మానవత్వాన్ని చాటిన రాజేంద్రనగర్ సర్కిల్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మెహిదీపట్నం వెళ్లే ప్రధాన రహదారిపై హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది.చలిలో తీవ్రంగా వణుకుతూ మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధుడు రహదారి పక్కనే పడుకొని మలమూత్ర విసర్జన కూడా అక్కడే చేసుకుంటూ అతి దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నాడు.ఈ విషయాన్ని గమనించిన రాజేంద్రనగర్ సర్కిల్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి వెంటనే స్పందించి మానవత్వానికి ప్రతీకగా నిలిచారు.ఆ వృద్ధుడి పరిస్థితిని చూసి చలించిపోయిన ఆమె,సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి తక్షణమే అతడిని రక్షించే చర్యలు చేపట్టారు. వృద్ధుడిని శుభ్రపరచి అవసరమైన సంరక్షణ కల్పించి ,అనంతరం అతడిని "అమ్మ నాన్న ఆశ్రమం" కు తరలించి శాశ్వత ఆశ్రయం కల్పించారు. రహదారిపై నిరాశ్రయంగా ఉన్న వృద్ధుడికి భద్రతతో కూడిన



జీవనాన్ని అందించడంలో స్వాతి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ... సమాజంలో ఎవరూ ఆకలితో చలిలో నిరాశ్రయంగా ఉండకూడదని,ముఖ్యంగా వృద్ధులు,మానసిక వికలాంగులు సంరక్షణ పొందడం ప్రతి అధికారితో పాటు ప్రతి పౌరుని బాధ్యత అని వివరించారు.అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సేవ అని అన్నారు.స్వాతి చూపిన ఈ సేవా భావనపై



స్థానికులు,సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.ప్రభుత్వ అధికారులు కూడా విధుల్లో ఉండగానే కాకుండా మానవత్వంతో స్పందించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటిందని వారు అభిప్రాయపడ్డారు.ఈ ఘటన ద్వారా సమాజంలో ఉన్న నిరాశ్రయుల పట్ల బాధ్యత,కరుణ ఎంత ముఖ్యమో స్పష్టమవుతుండగా,స్వాతి చేసిన చర్యలు ఇతరులకు ఆదర్శంగా నిలిచాయి.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సు







**ఉప్పల్,డిసెంబర్18(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రసాయనశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సు ఘనంగా జరిగింది.జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) విస్తరణ,శిక్షణా విభాగానికి చెందిన శాస్త్రవేత్తలు డా.ఎస్.శంకర్ నాయక్,డా.పగిడోజు శ్రీను శశికుమార్,కుమారి శిరీష తదితరులు విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు,సమాజంపై దాని ప్రతికూల ప్రభావాలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ముఖ్య అతిథి డా.ఎస్.శంకర్ మాట్లాడుతూ...' 'పొగతాగడం గుండెనొప్పి సంతానలేమి పిసిఓడీ, ఊబకాయం, బాల వృద్ధాప్యం వంటి జీవనశైలి వ్యాధులకు మూలం. యువతా,మీరు మీ జీవితాన్ని పొగచూరనివ్వద్దు" అని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్. సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్,విద్యా సమన్వయకర్త శ్రీమతి కె.గీత తదితరులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారు.సదస్సు అనంతరం పోస్టర్లు,చిత్రాల ప్రదర్శన,క్విజ్ పోటీ,వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. విజేతలకు ప్రతిభామూర్తులకు,ఉత్సాహంగా పాల్గొన్న వాలంటీర్లకి టీ-షర్ట్స్ బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు ఉత్పత్తుల వినియోగ నిరోధం,సామాజిక బాధ్యత వంటి అంశాలపై స్పష్టమైన సందేశం వాలంటీర్లు విద్యార్థులకు చేరింది.

# గెలుపొందిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి







**సర్పంచులకు అండగా ఉంటాం..**

**ఏడు మండలాల నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి,డిసెంబర్18(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో గ్రూపులు లేకుండా సమన్వయంతో ముందుకెళ్లినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.గ్రూపు రాజకీయాలను తాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గ్రూపు రాజకీయాల వల్ల దెబ్బతింటాయని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు.అలాగే కార్యక్రమంలో చోటుచేసుకున్న రభసపై స్పందిస్తూ,ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని ఎమ్మెల్యే హిత బోధ చేశారు.గ్రామాల అభివృద్ధి కోసం శాంతియుత వాతావరణంలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోకల శ్రీనివాస్ రెడ్డికి అయ్యప్ప స్వామి ప్రసాదం అందించిన రమేష్ రెడ్డి గురుస్వామి

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** శబరిమల మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని వచ్చిన రమేష్ రెడ్డి గురుస్వామి రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్,మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వంగా కలిశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల దర్శనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో మన ప్రాంతం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని,భక్తుల కోరికలు అన్నీ నెరవేరాలని తోకల శ్రీనివాస్ రెడ్డి అభిలాషించారు.అనంతరం హరిహర పుత్రుడు



అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు.తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్



మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## నూతన సర్పంచ్ ని సత్కరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి



**ఖమ్మం,డిసెంబర్18(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రం మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో కల్లూరు మండలం పేరువంచ గ్రామ సర్పంచ్ గా కీసర నిర్మల మోహన్ రెడ్డి(కాంగ్రెస్)విజయడంకా మోగించాడు.ఈ సందర్భంగా గెలుపొందిన మోహన్ రెడ్డిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేరువంచగ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలియజేస్తూ పేరవంచ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు వెంకటేశ్వరరావు,తండు రాములు హయుబు,పేరువంచగ్రామ కాంగ్రెస్ నాయకులు,జోనబోయిన గోపాలరావు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను సత్కరించిన గౌడ సంఘ నాయకులు..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,డిసెంబర్18(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన జక్కుల సుష్మ భూమేష్,లను తన ఇంటి వద్ద గురువారం గౌడ సంఘం నాయకులు శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామన్న, లింగన్నగౌడ్,సతీష్ గౌడ్,సతీష్ రైస్ మిల్ తో పాటు మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన వెంకుగారి రాజిరెడ్డి..



**రామయంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో కొమ్మగల్ల రాజమణి-దావీద్,ల కూతురు సంగీత వివాహం దోమకొండలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు వెంకుగారి రాజిరెడ్డి గ్రామస్తుల ద్వారా పుస్తె మట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ....గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా క్షణంలో స్పందించే గుణం వెంకుగారి రాజిరెడ్డికి దక్కుతుందని కొనియాడారు.ఆడబిడ్డ పెళ్లి జరిగితే పుస్తె మట్టెలు అందజేయడం అనుకోకుండా గ్రామస్తులు మరణిస్తే దహన సంస్కారాలకు ఆర్థిక సాయం లాంటి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు సంపాదించారని వారు తెలిపారు.రాజిరెడ్డి ఏలాంటి లాభాపేక్ష లేకుండా గ్రామంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడని కొనియాడారు.వరదలు సంభవించిన సమయంలో అన్నీ కోల్పోయిన బీదవర్గాల కోసం బియ్యం,నిత్యవసర సరుకులను అందజేశారని తెలిపారు.తమ గ్రామానికి చెందిన వ్యక్తి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పుర్ర జగదీష్,బండారి నవీన్,కొమ్మగల్ల శ్రీకాంత్,కొమ్మగల్ల ప్రభాకర్,స్వామి చిరంజీవి,ప్రవీణ్,రాజాగౌడ్, ఎల్లం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్ష పార్టీల మద్దతుతో గెలుపొందిన కొల్లూరు గ్రామ సర్పంచ్ సువర్ణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్18 (సూర్యరేఖ)** నారాయణ పేట జిల్లా,ఊట్కూరు మండలం,కొల్లూరు గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో మూడవ విడతలో అఖిల పక్ష పార్టీల మద్దతుతో బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ,ధర్మసమాజ్ పార్టీ,మాధాసి కురువ సంఘం మద్దతుతో అత్యధిక మెజారిటీతో కొల్లూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మాల సింగారం సువర్ణ ఈసందర్భంగా అభినంధించిన అఖిల పక్ష పార్టీల నాయకులు పొర్ల దేవిడ్ మహారాజ్,శాసనపల్లి రవి,సమృద్ధి,గడ్డం మల్లప్ప జుబుర్ మల్లప్ప,మాల తిమ్మప్ప,సింగారం శ్రీనివాసులు,కురువ ఆశప్ప గడ్డం అజయ్ శాసనపల్లి రవి,గడ్డం మల్లప్ప,వార్డు మెంబర్లు గ్రామ యువకులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి

## క్రీడలతో శారీరక మానసికోల్లాసం..

## తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి






**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** దయానంద నా జీవితంలో ఒడిదురుకులు సహజమని,అలాగే తమ ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలంటే ఒత్తిడిని తగ్గించుకున్న ప్రయత్నం చేయాలని,అందుకు క్రీడల్లో ప్రధానంగా దోహదం చేస్తాయని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజ్యం ఉద్యాన కళాశాల వేదికగా18, 19వ తేదీల్లో జరిగే యూనివర్సిటీ మొట్టమొదట బోధన,బోధన సిబ్బంది ఆటలు,క్రీడలు సంస్కృతిక,వైజ్ఞానిక పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అలాగే సిబ్బందికి సైతం మానసికల్లాసం శారీరక ఫిట్నెస్ పెంచే అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, ఉద్యాన పరిశోధన సంస్థలు సంస్థలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉద్యోగంలో భాగంగా విజయం సాధించాలంటే ఒత్తిడి సహజమేనని,అయితే ఎప్పటికప్పుడు ఆ ఒత్తిడిని జయించే ప్రయత్నాలు కూడా ముఖ్యమేనని డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. ఆరోగ్యాన్ని కల్గిస్తాయని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట వారంలో ఈ యూనివర్సిటీ స్థాయి పోటీలు కచ్చితంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిబ్బందికి హామీ ఇచ్చారు.12 ఆటలు,10 సంస్కృతిక,వైజ్ఞానిక అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డాక్టర్ జె.చీనా తెలిపారు. పరిశోధన,బోధనతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాధాన్యత ఇవ్వాలని వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ.భగవాన్ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ,యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం.రాజశేఖర్,కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్. శ్రీనివాసన్,అసోసియేట్ డీన్,డాక్టర్ పి.ప్రశాంత్, ప్రొఫెసర్ పి.సైదయ్య వీణ జోషి,డాక్టర్ పీతంగౌడ్, పోతురాజు యాదయ్య,చెంచురామయ్య,124 మంది సిబ్బంది మహిళా,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అక్రమ నల్లా కనెక్షన్లను సహించేది లేదు





## హెచ్చరించిన జలమండలి అధికారులు

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)**జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాలతో అక్రమ నల్లా కనెక్షన్ దారులపై విజిలెన్స్ అధికారులు కొరడా ఝుళిపించారు.జలమండలి సరఫరా చేస్తున్న పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నెంబర్ 4 (రెడ్ హిల్స్),రెడ్ హిల్స్ లో- లెవెల్ సెక్షన్ పరిధిలో సీతారాంబాగ్ ప్రాంతంలో ఇటీవల జిహెచ్ఎంసీ నూతన రోడ్డు నిర్మాణం చేపట్టింది.ఇదే అదునుగా కాలనీ తొమ్మిది మంది ఇంటికో అధికార కనెక్షన్ ఉండగా..అధికారుల అనుమతులు లేకుండా వారే స్వంతంగా మొత్తం15అక్రమ నల్లా కనెక్షన్ తీసుకున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన జలమండలి విజిలెన్స్ విభాగం ఎండీ సూచనలతో అక్రమ నల్లా కనెక్షన్‌ను తొలగించడంతో పాటు అక్రమ కనెక్షన్ తీసుకున్న తొమ్మిది మందిపై కేసు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు .జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా,సీవరేజ్ పైపులైన్ కనెక్షన్లు తీసుకుంటే..క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.ఎవరైనా అక్రమ నల్లా,సీవరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100, 9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.

## మీనాక్షి నటరాజన్ ను కలిసిన షబ్బీర్ అలీ.



**కామారెడ్డి,డిసెంబర్18(సూర్యరేఖ)** ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి ముఖ్యపాత్ర పోషించిన షబ్బీర్ అలీని అమే ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# ఫర్టిలైజర్ మొబైల్ యాప్ వినియోగంపై డీలర్లకు అవగాహన



**రామయంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి యూరియా అమ్మకాలను పూర్తిగా ఫర్టిలైజర్ మొబైల్ యాప్ మరియు ఈ-పాస్ మిషిన్ ద్వారా మాత్రమే నిర్వహించాలనే నిర్ణయం తీసుకుంది.ఈ నేపథ్యంలో,ప్రత్యేకంగా రూపొందించిన ఫర్టిలైజర్ మొబైల్ యాప్ వినియోగంపై రామాయంపేట రైతు వేదికలో రామాయంపేట,నిజాంపేట మండలాలకు చెందిన ఎరువుల డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ... గడిచిన సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త పద్ధతి ప్రవేశపెట్టినట్టుగా తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులు తమ పంట,విస్తీర్ణం ఆధారంగా అవసరమైన ఎరువులను ముందుగా బుకింగ్ చేసుకొని,బుకింగ్ ఐడి ద్వారా గుర్తింపు పొందుతారు.ఆ ఐడి చూపించి ఆధార్ కార్డు,పట్టా లేదా పాస్‌బుక్ ఆధారంగా సంబంధిత ఎరువుల దుకాణంలో యూరియాను పొందవచ్చని పేర్కొన్నారు.యాప్ ద్వారా రైతులు డీలర్లు అధికారులు ఎరువుల లభ్యతను సులభంగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఇలా పంటకు తగిన మోతాదులో మరియు సకాలంలో యూరియా సరఫరా చేయబడటంతో రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందుతాయని పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,లను సత్కరించిన బిజెపి కొండయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్18 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజకవర్గంలోని ఉప్పర్ పల్లి గ్రామం నుండి మిత్ర పక్షం తరఫున కొత్తగా సర్పంచ్‌గా ఎన్నికైన రవితేజతో పాటు పంచాయతీ సభ్యులు,ఉపసర్పంచ్‌ను అలాగే బిజర్ గ్రామం నుండి బీజేపీ తరఫున సర్పంచ్‌గా గెలుపొందిన అభ్యర్థి పంచాయతీసభ్యులు, సామాన్‌పల్లి గ్రామం నుండి బీజేపీ తరఫున గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి,పంచాయతీ సభ్యులు,ఉపసర్పంచ్‌ను సత్కరించారు.ఈ కొత్తగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులం దరినీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బీజేపీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన తెలిపిన ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి,డిసెంబర్18 (సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ. గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాలని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గ్రూపు రాజకీయాలతో ప్రజలకు న్యాయం జరగదని అన్నారు.రభసపై కూడా చివర్లో ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్,మైనార్టీ బీసీ, ఎస్సీసెల్ నాయకులు,నూతన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు,పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాలను అభివృద్ధి చెయ్యండి..

**బారాసా జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్**




**మందమర్రి,డిసెంబర్18(సూర్యరేఖ)** గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచ్ లపై ఉందని,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వివిధ మండలాలలో సర్పంచులుగా,ఉప సర్పంచులుగా విజయం సాధించి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని భారతీయ రాష్ట్ర సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు,మాజీ పభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు.గురువారం మండలంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్లను ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలన్నారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ఎన్నికల్లో ఓడిన వారికి పార్టీ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాసా చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్,నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల సూచనలను తప్పని సరిగా పాటించాలి







కమిటీ కన్వీనర్ ఎన్.దామోదర్ రావు,జిఎం రాధాకృష్ణ

**మందమర్రి,డిసెంబర్18(సూర్యరేఖ)** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి అధికారులు ఇచ్చిన రక్షణ ఆపరేషన్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని,దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని,తద్వార సంస్థకి,దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్,ఈ అండ్ ఎం సిడబ్ల్యూఎస్ కార్పొరేట్ జిఎం ఎన్. దామోదర్ రావు,ఏరియ జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణలు అన్నారు. 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్,ఈ అండ్ ఎం సిడబ్ల్యూఎస్ కార్పొరేట్ జిఎం ఎన్.దామోదర్ రావు,ఏరియ జిఎం ఎన్.రాధాకృష్ణ మందమర్రి ఏరియా వర్క్ షాప్ ను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ మాట్లాడుతు...రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుందని,మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అన్నారు. ఏరియా వర్క్ షాప్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి ఒక సైనికుడిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని,ప్రతి ఒక్కరి విధినిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారందరూ సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు అడిగి తెలుసుకొని,రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో తప్పక పాటించాలని అన్నారు. పనిస్థలాలలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురైనప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రధమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.ఎల్.ప్రసాద్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య,సేఫ్టీ కమిటీ సభ్యులు కె.వెల్దారి,ఎస్. ఈ (ఈ ఎం)132 కేవి ఎస్.ఎస్ కార్పొరేట్,జి. దామోదర్ ఎస్.ఈ (ఈ ఎం),సిఎస్పి ఎల్లందు ఏరియా,మెడికల్ సూపరింటెండెంట్ కేకే వన్ డిస్పెన్సరీ కె.నాగేశ్వరరావు,ఫస్ట్ ఎయిడ్ మెంబెర్ కె. సుధాకర్ డబ్ల్యూఎంఐ (ఎలక్ట్రికల్) 132 కేవి ఎస్. ఎస్,మణుగూరు,జి.నాగసాయి సందీప్ డబ్ల్యూఎంఐ (మెకానిక్) పీకే ఓసి మణుగూరు ఏరియా ఇంజనీర్ ఈ ఎం బాలాజీ భగవతి జా డీజీఎం ఈ అండ్ ఎం ఏరియా వర్క్ షాప్,దూప్ సింగ్,ఏరియా సీనియర్ అధికారులు,వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్పంచులు భాద్యతా యుతంగా ఉండాలి

గ్రామాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర..

మక్తల్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుచు కోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలి..

ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల సన్మాన సభలో మంత్రి వాకిటి శ్రీహరి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్18 (సూర్యరేఖ)** మక్తల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. రాష్ట్రక్రీడా పశు సంవర్ధక,యువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి పట్టణంలో ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో గెలిచిన అభ్యర్థులను అభినందించారు. గెలిచిన సర్పంచులకు ఉప సర్పంచులకు,వార్డు మెంబర్లకు మంత్రి శుభాకాంక్షలుతెలియ జేశారు. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకుకార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ...భారతదేశంలో ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టేడబ్బుకు సంతకం చేసేది ఒకరు గవర్నర్ కాగా మరొకరు సర్పంచని మంత్రి అన్నారు. గ్రామ,రాష్ట్ర,దేశాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర అని మంత్రి తెలిపారు. గ్రామంలో జరిగే అభివృద్ధిలో సర్పంచులకు గురుతర భాద్యత ఉంటుందన్నారు. ఊరి ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇచ్చిన గొప్పవరం అని తెలిపారు. సర్పంచ్ పదవిని ఎవ్వరూ దుర్వినియోగం చేయొద్దని మంత్రి హితభోద చేశారు. వ్యక్తుల దగ్గర కోట్లు ఉంటే కాదని,నోరు బాగుండాలన్నారు. నోరు బాగుంటే ఊరు బాగుంటుందని తెలిపారు. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకొని ఊరి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చు కోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ అధైర్య పడవద్దని,రాబోవు రోజుల్లో ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భరోసానిచ్చారు. రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయాని,వాటిని ఆదిగ మించి ముందుకు సాగాలని హితవుపలికారు. మా కుటుంబంలో ఎవ్వరూ పదవుల కోసం పాకులాడే వ్యక్తులం కాదని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మక్తల్ నియోజకవర్గంలో 1035 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన మక్తల్ నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని మాటిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ సభకు భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మక్తల్ మార్కెట్ కమిటీచైర్మన్ రాధా లక్ష్మారెడ్డి,బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి,మక్తల్,ఉట్కూర్, మాగనూర్ కృష్ణా నర్వమండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జేసీఈఎల్ఎం చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**రాజేంద్రనగర్,డిసెంబరు18(సూర్యరేఖ)** సర్వలోకానికి సంతోషం పంచిన గొప్ప దేవుడు యేసయ్య అని జీసస్ క్రైస్ట్ ఎటర్నల్ లైఫ్ మినిస్ట్రీస్ (జేసీఈఎల్ఎం) వ్యవస్థాపకులు,పాస్టర్ ఎం. అరుణ్ కుమార్ అన్నారు. రాజేంద్రనగర్ లోని చర్చి అవరణలో గురువారం సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. డయాల్సిస్ తో బాధపడుతున్న వారికి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాస్టర్ ఎం.అరుణ్ కుమార్ మాట్లాడుతూ. యేసయ్య మార్గంలో ఉన్నవారికి ఆయన సంతోషాన్ని ఇస్తారన్నారు. యేసయ్య ఆశ్చర్యకరుడు,ఆలోచనకర్త,నిత్యుడగు తండ్రి బలవంతుడగు దేవుడు,సమాదానకర్త అని గుర్తు చేశారు. అనారోగ్యంతో ఉన్న వారు ఆయన మార్గంలో నడుచుకుంటే వారికి ఆదరణ లభిస్తుందన్నారు. యేసయ్య మార్గంలో ఉన్న వారికి సంతోషం,సమాదానం,నిత్యజీవం లభిస్తుందన్నారు ఈ సందర్భంగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్వప్న పాటలు పాడి దేవుని మహిమ పరిచారు. తన జీవితంలో యేసయ్య చేసిన గొప్ప కార్యముల గురించి ఆమె వివరించారు. నిర్వాహకులు బ్రదర్ గుంటి సురేశ్,పాస్టర్ జెర్రీ,హమ్సోంగ్,రవి జేసు రాజ్, శాంతమ్మలు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సెమి క్రిస్మస్ వేడుకలలో ఖానాపూర్ మాజీ సర్పంచ్, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం నర్సింహ్మా, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంగని మహేందర్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ వి.శ్రీరాములు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వివిఎస్.రాజు, షాబాద యాదగిరి దళిత సంఘాల నాయకులు పంబాల రాజు గొడుగు సంజీవ,ఎ.మహేందర్,కోరని కుమార్ జేమ్స్,బ్రదర్ నోవా,దాసు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

మామిడిగట్టు గ్రామ సర్పంచ్ సుంకరి దివ్యసతీష్



**మందమర్రి,డిసెంబర్18 (సూర్యరేఖ)** మామిడిగట్టు గ్రామ పంచాయతీని ఆదర్శగ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని మామిడిగట్టు గ్రామ సర్పంచ్ సుంకరి దివ్యసతీష్ అన్నారు. మందమర్రి మండలం లోని మామిడిగట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా సుంకరి దివ్య సతీష్,లు అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా మామిడిగట్టు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బుధవారం రాత్రి ఓట్ల లెక్కింపు సందర్భంగా భారీ విజయం సాధించిన దివ్య సతీష్ లను గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా గజమాలతో దంపతులను ఘనంగా సన్మానించి,రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారి మద్దతుదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేరువంచ గ్రామ ఉపసర్పంచ్ కి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు,కాటేపల్లి



**ఖమ్మంర్,డిసెంబర్18(సూర్యరేఖ)** కల్లూరు మండలం పేరవంచ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పరిమి కృష్ణవేణి కాంగ్రెస్ నాయకులు పరిమి భరత్ కు ఇటీవల కాలుకు ప్రమాదం జరిగి ఆసుపత్రికి నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలిసి కల్లూరు కాంగ్రెస్ నాయకులు,కాటేపల్లి కిరణ్ కుమార్,మాజీ వార్డ్ మెంబర్,అఫ్రోజ్,పొంగులేటి మువ్వ అనుచరులు ఇలియాస్ ఇమ్రాన్,మజ్జు తదితరులు పాల్గొని పరామర్శించి ఏ అవసరం ఉన్న ఫోన్ చేసి తెలియజేయమని అన్నారు. అదేవిధంగా పేరు వంచ పంచాయితీ కైవసం చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు వార్డ్ మెంబర్ మంచాల మాధవరావుకు కృష్ణవేణికి శాలువాతో సత్కరించారు.

## ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడితలకు గాయమై వ్యక్తి మృతి..



**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు ఇంట్లో కాలుజారి కిందపడి తలకు బలమైన ఖాయం కావడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో జరిగింది. వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ గండేడ్ కి చెందిన దామం అంజయ్య (42)గత కొన్ని రోజులుగా తన కుటుంబంతో కలిసి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇంట్లో అంజయ్య ప్రమాదవశాత్తు కాలుజారి పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు అంజయ్యను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో అంజయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గతంలో అంజయ్యకు గుండెపోటు వచ్చిందని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. అంజయ్య ప్రమాదవశాత్తు కాళ్లు జారి తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడ,గుండెపోటుతో చనిపోయాడా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోన్ ఎక్కువగా చూడొద్దని మందలింపు.. ఉరేసుకుని బాలిక ఆత్మహత్య..

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. తరచు ఫోన్ మాట్లాడుతున్నావని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన ఓ మైనర్ బాలిక (16)సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకుందిపోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి...16 సంవత్సరాల బాలిక తరచు ఫోన్ లో మాటాడుతుండటంతో తల్లి గురువారం ఉదయం ఆ బాలికను మందలించింది. అనంతరం తల్లి పనికి వెళ్లిపోయింది. మద్యాహ్నం ఇంటికి రాగా కూతురు సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన ఆమె అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మ ృతదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రామాయంపేటలో అయ్యప్పస్వామి ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు

**మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మహోత్సవాలు..**

**మహా అన్నప్రసాదం భక్తులకు ఘన ఆహ్వానం**





**రామాయంపేట ,డిసెంబర్18(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామివారి ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 21నుంచి 23వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి రామాయంపేట ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా వివిధ పూజలు హోమాలు అభిషేకాలు, ఊరేగింపులు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఈనెల 21వ (ఆదివారం) కార్యక్రమాలు..**

ఉదయం 6.00 గంటలకు గణపతి హోమం 7.00 గంటలకు ప్రభాత పూజ,ఆలయశుద్ధి,బింబశుద్ధి కలశం నిర్వహిస్తారు. ఉదయం 8.00 గంటలకు నవగ్రహ హోమం,సుదర్శన హోమం,సామూహిక కుంకుమార్చన మూలమంత్ర హోమం జరుగుతాయి. ఉదయం 11.50 గంటలకు ఉపదేవత ప్రతిష్ఠ మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న పూజ,నవక కలశాభిషేకం,పడి,మంగళహారతి అనంతరం 1.00 గంటలకు బిక్ష (అన్నప్రసాదం) అందజేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజ ప్రతిష్ఠ,ధ్వజారోహణం రాత్రి 7.30 గంటలకు పడిపూజ,రాత్రి 10.30 గంటలకు ఉత్తర పూజ,పుష్పాభిషేకం హరివరాసనం అల్పాహారం నిర్వహిస్తారు.

**ఈనెల 22(సోమవారం) కార్యక్రమాలు..**

ఉదయం 6.00 గంటలకు గణపతి హోమం 7.00 గంటలకు ప్రభాత పూజ,అష్టాభిషేకం 8.00 గంటలకు సహస్ర కలశ,కుంభాభిషేక కలశ,ఉపదేవత కలశ స్థాపన ప్రారంభం మృత్యుంజయ హోమం,లక్ష్మీ పార్వతి హోమం, సామూహిక కుంకుమార్చన జరుగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న పూజ,నవకకలశాభిషేకం పడి,మంగళహారతి అనంతరం 1.00 గంటలకు బిక్ష (అన్నప్రసాదం) సాయంత్రం 5.00 గంటలకు సింగారి మేళంతో ఊరేగింపు,6.30 గంటలకు ఉపదేవత కలశ పూజ,సహస్ర కలశ పూజ,కుంభాభిషేక కలశ పూజ,ఆదివాస హోమం రాత్రి 8.30 గంటలకు పడిపూజ రాత్రి 10.40 గంటలకు ఉత్తర పూజ,పుష్పాభిషేకం,హరివరాసనం,అల్పాహారం నిర్వహిస్తారు.

**ఈనెల 23(మంగళవారం) కార్యక్రమాలు..**

ఉదయం 5.30 గంటలకు గణపతి హోమం 8.00 గంటలకు ప్రభాత పూజ,కలశ ప్రభాత పూజ 9.00 గంటలకు ఉపదేవత కలశాభిషేకం సహస్ర కలశాభిషేకం జరుగుతాయి. మధ్యాహ్నం12.10 గంటలకు కుంభాభిషేకం 12.30 గంటలకు స్వర్ణాభిషేకం అలంకార పూజ,పడి,మంగళహారతి నిర్వహిస్తారు. మధ్యాహ్నం1.00 గంటలకు శ్రీభూతబలి,1.30 గంటలకు బిక్ష (అన్నప్రసాదం) సాయంత్రం 5.00 గంటలకు ఆరట్టు ఊరేగింపు 6.30 గంటలకు ఆరట్టు (చక్రస్నానం)రాత్రి 7.30 గంటలకు పడిపూజ 10.30 గంటలకు ధ్వజ అవరోహణం,10.50 గంటలకు ఉత్తర పూజ,పుష్పాభిషేకం హరివరాసనం అల్పాహారం నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ రజనీకుమారి కి,పట్టణ నాయకులు చౌదరి సుప్రభాతరావు,ప్రజా ప్రతినిధులకు ఇతర నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు ఈ బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో స్వాములు, భక్తులు,ప్రజలు పాల్గొని అయ్యప్పస్వామి వారి కృపకు పాత్రులు కావాలని అయ్యప్ప సేవా సమితి రామాయంపేట సభ్యులు పిలుపునిచ్చారు.

# ఆందోళన వద్దు!..గండిపేట ఘటనపై జలమండలి వివరణ

**ట్యాంకర్ డ్రైవర్,ఓనర్ పై క్రిమినల్ కేసులు**

**రాజేంద్రనగర్,డిసెంబర్18(సూర్యరేఖ)** ఉస్మాన్ సాగర్ (గండిపేట)జలాశయంలో అక్రమంగా మురుగునీటిని పారబోసినట్టు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీటిని అందించే ప్రధాన వనరు అయిన గండిపేట జలాశయంలో అక్రమంగా మురుగునీటిని పారబోయడానికి యత్నించిన ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్‌ను జలమండలి అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులపై మొయినాబాద్ పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ నెల 17వ తేదీన హిమాయత్ నగర్ గ్రామం వద్ద ఉన్న ఎఫ్.టి.ఎల్ పాయింట్ నంబర్ 428 వద్ద టీజీ11 టీ1833 నంబర్ గల సెప్టిక్ ట్యాంకర్ అక్రమంగా మురుగునీటిని జలాశయంలోకి వదలడానికి యత్నించినట్లు పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. విచారణలో డ్రైవర్ రామవత్ శివ నాయక్ (33),హిమాయత్ నగర్ నివాసి నిరంజన్ ఆదేశాల మేరకు ఈ అక్రమ పనికి పాల్పడినట్లు అంగీకరించారు. లోగో దుర్వినియోగం సదరు ట్యాంకర్‌పై ఎటువంటి అనుమతి లేకుండా జలమండలి లోగోను వినియోగించారు. ప్రజలను అధికారులను నమ్మించి,తనిఖీల నుంచి తప్పించుకోవడానికి ఈ విధంగా మోసపూరితంగా లోగోను వాడినట్లు తేలింది. ఈ వాహనం బోర్డులో నమోదు చేయలేదు. అలాగే నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి,కఠినంగా శిక్షించాలని బోర్డు కోరింది. రక్షిత జలాశయంలో మురుగునీరు కలపడం వల్ల లక్షలాది మందికి సరఫరా అయ్యే తాగునీరు కలుషితమై ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. ఉస్మాన్ సాగర్ జలాశయంలో మురుగునీటిని పారబోసినట్టు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం అవుతోందని మా దృష్టికి వచ్చింది. ఆ నిజానికి ఒక ట్యాంకర్ క్లీనింగ్ చేసి తీసుకెళ్ళిన ట్యాంకర్ ను మా డీజీఎం పట్టుకొని ఆ మొయినాబాద్ పోలీసుస్టేషన్ లో లారీ డ్రైవర్,ఓవర్ ఇద్దరిపై క్రిమినల్ కేస్ నమోదు చేసామని అన్నారు. అలాగే జంట రిజర్వాయర్లలో చుట్టుపక్కల నుంచి సీవరేజ్ వాటర్ అప్పుడప్పుడు వస్తుందని జలాశయానికి రెండు వైపులా ఎస్టీపీలు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. మరో ఆరు నెలల్లో ఆ ఎస్టీపీలు పూర్తయితే ఆ ప్రాంతంలోని నుంచి వచ్చే సీవరేజ్ ని కూడా 100 శాతం ట్రీట్మెంట్ చేయడానికి వెసులుబాటు దొరుకుతుందని ఎండీ వివరించారు. అలాగే ఉస్మాన్ సాగర్ ఎలాంటి వ్యర్థాలు కలవలేదని,ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని,కాబట్టి మనకి నాకు డ్రింకింగ్ వాటర్ కి సంబంధించిన ఎలాంటి ప్రాబ్లం లేదని అన్నారు. జలమండలి గండిపేట నీటిని ఆసీఫ్ నగర్,మీరాలం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లకు తరలించి ప్రతి గంటకు నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. అక్కడ నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద,రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద,చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర ప్రజలకు శు




ద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012)ప్రమాణాల్ని పాటిస్తూ. శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. తాగునీటి వనరులను కలుషితం చేసే ఏ చర్యలనైనా బోర్డు సహించబోదని..అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా పెంచుతుమని ఈ సందర్భంగా అశోక్ రెడ్డి అన్నారు. ?జలాశయాల పరిసరాల్లో ఎవరైనా అక్రమంగా వ్యర్థాలను పారబోస్తున్నట్లు గమనిస్తే,వెంటనే స్థానిక అధికారులకు లేదా జలమండలి 155313 కస్టమర్ కేర్ నంబర్‌కు సమాచారం అందించాలని బోర్డు కోరుతోంది.

## మండలంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ లు..



**మందమర్రి,డిసెంబర్18(సూర్యరేఖ)** మందమర్రి మండలంలో బుధవారం నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. అనంతరం గ్రామ పంచాయతీ మెంబర్ల మెజారిటీతో,సర్పంచి నిర్ణయంతో ఉపసర్పంచ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 22న వీరి ప్రమాణ స్వీకారం జరుగనుంది. మండలంలోని10 గ్రామ పంచాయతీలలో ఎన్నికైన ఉపసర్పంచ్,ల జాబితా ఇలా ఉంది. కొట్రంగి రాజన్న (ఆదిల్ పేట), దుర్గం శ్రీనివాస్(అందుగులపేట), పోరెడ్డి మొండి (బొక్కలగుట్ట) గిర్నాటి జనార్ధన్(చిర్రకుంట),దుర్గం పోశం (మామిడిగట్టు) పెంచాల అమృత (పొన్నారం), బానోత్ గట్టు (పులిమడుగు),ఎంబడి సతీష్ (సారంగపల్లి),చింతల మణితేజ(శంకర్ పల్లి), సుద్దుల రాజేశ్వరి (వెంకటాపూర్)లు ఉపసర్పంచ్ లుగా ఎన్నికయ్యారు. వీరు 5 సంవత్సరాల పాటు ఆయా పదవిలో కొనసాగుతారు. నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ లను,వార్డు సభ్యులను గ్రామస్తులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీల సామాజిక రక్షణ,భద్రతకై బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలి..

**బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి..**

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**



**మంచిర్యాల,డిసెంబర్18(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం మంచిర్యాల జిల్లా ఏవో రాజేశ్వర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని,రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ,ఎస్టీ లాగే బ్యాక్ లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలని అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలని,జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలన్నారు. మా న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,శాఖపూరి భీమ్ సేన్ వేముల అశోక్,చంద్రగిరి చంద్రమౌళి,అంకం సతీష్,కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారం కలకలం


**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. పెద్దపులి రోజుకో మండలంలో ఫారెస్ట్ ప్రాంతాల్లో సంచరిస్తూ గ్రామ శివారు ప్రాంతాల్లో మూగజీవాలపై దాడి చేయడంతో ఆయా మండలాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని పాల్వంచ, బిక్కనూర్, దోమకొండ మండలాల్లో పెద్దపులి వరుసగా 4 రోజులుగా మూగ జీవాలపై దాడి చేయడంతో ఆయా మండలాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామ శివారులోని అన్నారం ఒడ్డెర కాలనీ సందు కట్టులో రాత్రి గేదెపై పెద్దపులి దాడి చేసి చంపివేసినంది. దీంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు పెద్దపులి వేలిముద్రలను సేకరించారు. మొదట దోమకొండ మండలం అంబార్ పెట్ గ్రామంలో దూడలపై పెద్దపులి దాడి చేసి చంపి వేసింది. అలాగే దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డికి చెందిన ఓ రైతుకు చెందిన దూడలపై పెద్దపులి దాడి చేసి చంపేసింది. పులి సంచారంతో దోమకొండ, బిక్కనూర్ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు. ముఖ్యంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, గొర్రెల, మేకల కాపరులు సైతం పెద్దపులి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందోనని భయపడుతున్నారు. పెద్దపులి పశువులపై దాడి చేస్తూ హత మారుస్తూ ఆయా గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు పెద్దపులి పాదముద్రాలు సేకరించారు. అలాగే పెద్దపులి దాడి చేసిన ప్రదేశాలలో ట్రాక్ కెమెరాలను అమర్చారు

పెద్దపులి దాడి చేసిన ప్రాంతాలను కామారెడ్డి ఈ ఆ ా రామక్రిష్ణ పరిశీలించారు. పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపులి కదలికలపై మూడు బృందాలుగా అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ లోనే మకాం వేశారు.

# 'శంబాల' చిత్రీకరణలో గాయపడ్డ హీరో ఆది



టాలీవుడ్ నటుడు ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం 'శంబాల'.. 'ఏ మిస్టిక్ వరల్డ్' అనేది ఉపశీర్షిక. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ నెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. అయితే, ఈ మూవీ షూటింగ్‌లో కొన్ని సంఘటనలలో హీరో ఆది గాయపడ్డారని చిత్ర యూనిట్ పేర్కొంది. శంబాల మూవీని విజువల్ వండర్‌గా తీర్చి దిద్దే క్రమంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో మేకర్లు ఆడియెన్స్‌ని అబ్బుర పరుస్తున్నారు. హీరోలు సైతం ఎంతో కష్టపడి యాక్షన్ సీక్వెన్స్‌ల్ని చేస్తుంటారు. అయితే కొన్ని సార్లు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా అవాంఛనీయ ఘటనలు జరుగుతుంటాయి. ఇక 'శంబాల' చిత్రీకరణ సమయంలోనూ ఇలాంటి కొన్ని సంఘటనలు జరిగాయని టీం చెబుతోంది. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్న సమయంలో హీరో ఆది తీవ్రంగా గాయపడ్డారట. రాత్రి పూట చేస్తున్న ఈ షూటింగ్‌లో చాలా మంది నటీనటులున్నారట. ఆ భారీ యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్న సమయంలోనే ఆదికి గాయాలు అయ్యాయి. అయితే గాయాలు అయినా కూడా షూటింగ్‌కి ఇబ్బంది కలగకుండా ప్రవర్తించారట. ఆ గాయాలతోనే అలా ఆ రాత్రి షూటింగ్ చేసి సినిమా పట్ల తనకున్న డెడికేషన్‌ను చూపించారని టీం ప్రశంసిస్తోంది. 'శంబాల' ఇప్పటికే ట్రేడ్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. రిలీజ్‌కు ముందే నిర్మాతలు టేబుల్ ప్రాఫిట్ మీదున్నారు. అన్ని రకాల బిజినెస్‌లు క్లోజ్ అయ్యాయి. హాట్ కేక్‌లా ఓటీటీ, శాటిలైట్ రైట్స్ అమ్ముడైన సంగతి తెలిసిందే. ఇక నైజాంలో మైత్రి, ఏపీ, సీడెడ్‌లో ఉషా పిక్చర్స్ వంటి భారీ సంస్థలు ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాయి.




# మహేష్-రాజమౌళి 'గ్లోబల్ అడ్వెంచర్'.. 'వారణాసి' ఐమాక్స్ వెర్షన్ ట్రైలర్ విడుదల!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబుల క్రేజీ ప్రాజెక్ట్ నుంచి ఒక భారీ అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా 'వారణాసి టు ది వరల్డ్' అనే పేరుతో తాజాగా ఐమాక్స్ ఫార్మాట్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ ట్రైలర్‌ను పూర్తిస్థాయిలో ఐమాక్స్ ఫార్మాట్ కోసం ప్రత్యేకంగా చిత్రీకరించారు. 1.43 యాస్పెక్ట్ రేషియోతో విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకులకి సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తోంది. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక విలువలలో తీర్చిదిద్దుతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా కథ ఆధ్యాత్మిక నగరం వారణాసిలో ప్రారంభమై, ప్రపంచంలోని వివిధ దేశాల మీదుగా సాగే గ్లోబల్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. 'గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్' జోనర్‌లో వస్తున్న ఈ సినిమాలో మహేష్ బాబు ఒక సాహసోపేతమైన ప్రయాణికుడిగా కనిపించనున్నారు.

## ప్రభాస్‌కి న్యూ ఇయర్ బ్రేక్ రద్దు..

# టైట్ షెడ్యూల్ ఫిక్స్ చేసిన సందీప్ వంగా!



దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా 'స్పిరిట్' షూటింగ్ షెడ్యూల్‌లో తాజాగా కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో నవంబర్ నెలలో వచ్చిన సమాచారం ప్రకారం, డిసెంబర్ చివరి వరకూ షూటింగ్ చేసి న్యూ ఇయర్‌కు బ్రేక్ ఇవ్వాలని వంగా భావించారు. అయితే ఇప్పుడు ఆ ప్లాన్ పూర్తిగా మారినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.లేటెస్ట్ సమాచారం ప్రకారం, 'స్పిరిట్'ను డిసెంబర్ 2027కి కాకుండా 2027 మధ్యలోనే రిలీజ్ చేయాలని సందీప్ రెడ్డి వంగా నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. అదే కారణంగా న్యూ ఇయర్ బ్రేక్‌ను రద్దు చేసి, షూటింగ్‌ను నిరంతరంగా కొనసాగించాలని టీమ్ డిసైడ్ అయ్యిందట. దీంతో న్యూ ఇయర్ సమయంలో కూడా 'స్పిరిట్' టీమ్ సెట్స్‌పైనే పని చేయనుంది. ఈ సినిమా షూటింగ్ నవంబర్ 27న హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం జరుగుతున్న తొలి షెడ్యూల్ జనవరి మొదటి వారం వరకూ కొనసాగనుంది అని సమాచారం. ఆ తర్వాత కేవలం కొద్ది రోజుల విరామం మాత్రమే తీసుకుని, వెంటనే తదుపరి షెడ్యూల్ మొదలుపెట్టే అవకాశముందని చిత్రబృందానికి దగ్గరగా ఉన్న వర్గాలు చెబుతున్నాయి."ఈసారి న్యూ ఇయర్ బ్రేక్ లేదు" అనే స్పష్టమైన ఆదేశాలు వంగా టీమ్‌కు ఇచ్చినట్టుగా టాక్. 'స్పిరిట్' సందీప్ రెడ్డి వంగాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ముఖ్యంగా ఇది ప్రభాస్‌తో ఆయన చేస్తున్న తొలి సినిమా కావడం విశేషం. అలాగే, ఈ చిత్రంతోనే వంగా వివేక్ ఒబెరాయ్ కాంబినేషన్ కూడా మొదటిసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. యాక్షన్‌తో పాటు బలమైన డ్రామా ఈ చిత్రానికి ప్రధాన బలం అని సమాచారం. ఇక విలన్ పాత్రలో నటిస్తున్న వివేక్ ఒబెరాయ్ కోసం కూడా వంగా ఓ ప్రత్యేకమైన లుక్‌ను డిజైన్ చేసినట్టు టాక్. గతంలో 'యానిమల్' సినిమాలో బాబీ డియోల్‌ను పూర్తిగా కొత్తగా చూపించిన విధంగానే, 'స్పిరిట్'లో కూడా వివేక్ ఒబెరాయ్‌ను ఊహించని అవతారంలో చూపించబోతున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఆయన పాత్ర సినిమా మొత్తానికి కీలకంగా ఉండడమే కాకుండా, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉండనుందని సమాచారం. మొత్తానికి, 'స్పిరిట్'ను అనుకున్నదానికంటే త్వరగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతోనే వంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ అభిమానుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# వెంకటేష్ త్రివిక్రమ్ కాంబోలో 'ఆదర్శ కుటుంబం'.. రిలీజ్ డేట్‌లో మార్పు?



విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి సూపర్ హిట్ తర్వాత అదే రేంజ్‌కు తగ్గట్టు తన నెక్స్ట్ సినిమాను ప్లాన్ చేశాడు. ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఆశగా ఎదురు చూస్తున్న వెంకటేష్‌త్రివిక్రమ్ కాంబినేషన్‌లో కొత్త సినిమా తెరకెక్కుతోంది. హారిక హాసిని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. వెంకటేష్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఆ కాంబోలో వచ్చిన సినిమాలు సూపర్ హిట్లుగా నిలవడంతో, ఇప్పుడు గురూజీ డైరెక్టర్‌గా వెంకీని తెరకెక్కించడంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవ్వగా, మొదటగా 2026 సమ్మర్ రిలీజ్‌గా ప్లాన్ చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం, సమ్మర్ కన్నా 2026 సెకండ్ హాఫ్‌లో వచ్చే దసరా ఫెస్టివల్ సీజన్‌కు రిలీజ్ చేయడం బెటర్ అనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. దసరా పండుగ టైమ్‌లో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండటంతో, 'ఆదర్శ కుటుంబం'కు అది పర్ఫెక్ట్ స్లాట్ అని భావిస్తున్నారట. అందుకే రిలీజ్ ప్లానింగ్‌లో మార్పులు జరిగే ఛాన్స్ ఉందని సమాచారం. ఇక 2026 సెకండ్ హాఫ్‌లో ప్రభాస్ 'ఫౌజీ' సినిమా కూడా రిలీజ్ ప్లానింగ్‌లో ఉంది. జనవరిలో 'రాజా సాబ్'తో ప్రభాస్ రాబోతుండటంతో, 'ఫౌజీ'ని ఆగస్టు లేదా డిసెంబర్‌కు షిఫ్ట్ చేసే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో వెంకటేష్ సినిమా దసరాకు వస్తే బాక్సాఫీస్‌కు సేఫ్ ఆప్షన్‌గా మారుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాలో వెంకటేష్ సరసన కెజిఎఫ్ భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. 'హిట్ 3', 'తెలుసు కదా' వంటి సినిమాలతో ఇప్పటికే తెలుగులో మంచి పాపులారిటీ తెచ్చుకున్న శ్రీనిధికి, త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించడం మరింత క్రేజ్ తీసుకొచ్చే అవకాశంగా మారింది. 'ఆదర్శ కుటుంబం' పూర్తయ్యాక వెంకటేష్ నెక్స్ట్ ఒక యువ హీరోతో సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు త్రివిక్రమ్ కూడా ఈ సినిమాను 'సంక్రాంతికి వస్తున్నాం' కంటే పెద్ద సూపర్ హిట్‌గా నిలపాలని గట్టిగా కృషి చేస్తున్నారని టాక్. ఇక గురూజీ ఈ ప్రాజెక్ట్ తర్వాత తాను ప్లాన్ చేస్తున్న మైథాలజీ సబ్జెక్ట్‌పై ఫోకస్ పెట్టాలని భావిస్తున్నప్పటికీ, ఎన్టీఆర్‌తో చేయాల్సిన మైథాలజీ మూవీ ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఎన్టీఆర్ ప్రస్తుతం నీల్‌తో సినిమా పూర్తి చేయాల్సి ఉండగా, కొరటాల శివతో 'దేవర 2'పై కూడా స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్‌ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఇప్పట్లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం లేదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,